


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం| 04 ఫిబ్రవరి 2026

పేజీలు 8


## దొంగ బంగారానికి కేరాఫ్

# ఎమ్మిగనూరు షరాఫ్‌బజార్..!!

- రోజుకో రేటు..బెంబేలు రేపుతున్న స్వర్ణం,వెండి ధరలు
- వినియోగదారులకు సమాధానం చెప్పుకోలేక దుకాణాలు మూసివేత
- ఆన్‌లైన్ ధరలకంటే మధ్యవర్తుల అమ్మకాలకు భారీ వ్యత్యాసం
- ఎమ్మిగనూరు వ్యాపారుల్లో ఆందోళన
- బంగారు దుకాణాల బంద్ పై పలు అనుమానాలు

2లో




మూతబడ్డ బంగారు అమ్మకాల అంగళ్లు

## హైదరాబాద్-కర్నూలు @

# 45 నిమిషాలు

కర్నూలు, మేజర్‌న్యూస్ బ్యూరో : భారతీయ రైల్వేల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. 1920లో స్టీమ్ తో నడిచే లోకోమోటివ్స్ నుండి 2018లో అందుబాటులోకి వచ్చిన ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్స్‌తో నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వరకు చోటు చేసుకున్న మార్పులు సామాన్యుడి ఊహలకు అందనంత వేగంతో పరుగులు పెడుతున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేర్కొన్న హైస్పీడ్ కారిడార్లు భారతీయ రైల్వేల్లో కొత్త శకానికి నాంది పలకబోతున్నాయి. రెండేళ్ల క్రితం వరకు హైదరాబాద్ నుండి కర్నూలు మధ్య రైలులో ప్రయాణం కనీసం 7 గంటలకు పైగా పట్టేది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి వచ్చాక ఈ రెండు సిటీల మధ్య ప్రయాణం రెండున్నరగంటలకు తగ్గింది. ఇప్పుడు హైస్పీడ్ రైళ్లు అందుబాటులోకి వస్తే ఈ రెండింటి మధ్య ప్రయాణం మనమెవరూ ఊహించనంత వేగం పుంజుకోనుంది. కేవలం 45 నిముషాల్లోనే హైదరాబాద్ నుండి కర్నూలుకు చేరుకోవచ్చంటే నమ్మశక్యం కాదు. కానీ ఇది నిజం.

మిగతా 2లో




- పట్టాల పై పరుగులెత్తనున్న హైస్పీడ్ రైళ్లు
- బెంగుళూరు-హైదరాబాద్ మధ్య హైస్పీడ్ కారిడార్
- స్టీమ్ లోకోమోటివ్ రైలు నుండి ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్
- వందేభారత్ వరకు ఎన్నో మార్పులుహైదరాబాద్-బెంగుళూరు మధ్య 2 గంటల ప్రయాణం

# సీమకు అక్కరకురాని రాయలసీమ ఎత్తిపోతుల పథకమెందుకు..?

- కర్నూలు,అనంతపురం జిల్లాలకు చుక్కనీరు ఇవ్వని ప్రాజెక్టు
- వైసీపీ వాస్తవాలను కప్పిపెడుతుంది
- చంద్రబాబు నేతృత్వంలోనే సాగునీటి ప్రాజెక్టులకు కళకళ
- పోతిరెడ్డిపాడు పర్యటన ఓ హైడ్రామా..
- ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిది : రాయలసీమ ఎత్తిపోతల పథకంలో వాస్తవాలను కప్పిపెట్టి వైకాపా హైడ్రామాలు ఆడుతుందని , సీమ ప్రాంతానికి అక్కరకు రాని ఎత్తిపోతల పథకం ఎందుకంటూ రాష్ట్ర పద్దుల కమిటి సభ్యులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి వైకాపా నేతలు చేపట్టిన పోతిరెడ్డిపాడు పర్యటనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలుగొట్ల గ్రామ శివారులో ఉన్న కొండమ్మ

మిగతా 2లో



కొండమ్మ చెరువులో జలకళను చూపుతున్న ఎమ్మెల్యే బివి

## అక్రమ గోవధశాలల పై

# కఠిన చర్యలు

- పశువసతి గృహాలకు స్థల సేకరణ చేపట్టాలి
- వీధి శునకాలకు వ్యాక్సినేషన్,స్టెరిలైజేషన్ తప్పనిసరి
- జంతువుల జనన నియంత్రణ చర్యలు అత్యవసరం
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : జిల్లాలో ప్రమాదాల వల్ల గాయపడిన జంతువుల సంరక్షణ కోసం అవసరమైన పశువసతి గృహాల ఏర్పాటుకు తగిన స్థల సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా జంతు సంరక్షణ చట్టం క్రింద ఏర్పాటైన డిఎస్‌పిసిఎ సమావేశం నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి గోవింద నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిపిఓ

మిగతా 2లో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

## శ్రీశైలం డ్యాం వద్ద

# నూతన దర్గా నిర్మాణం అనేది అవాస్తవం

-అపోహలు నమ్మవద్దు

2లో



మాట్లాడుతున్న తహాశీల్దార్ శ్రీనివాసులు,సున్నిపెంట సీఐ గంటా సుబ్బారావు

## యూనివర్సిటీ ముఖద్వారం ఎదుట

# విద్యార్థిపై దాడి



దాడికి గురైన విద్యార్థి,



2లో

విచారణ చేస్తున్న పోలీసులు

సూర్య



# హైదరాబాద్-కర్నూలు @ 45 నిముషాలు

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్-కర్నూలు మధ్య 45 నిముషాల ప్రయాణం ఉంటే కర్నూలు నుండి బెంగళూరుకు కేవలం గంటపావులోనే చేరుకోవచ్చు. ఈ ప్రాంత అభివృద్ధికి హైస్పీడ్ రైళ్లు మరింత ఊతం ఇవ్వబోతున్నాయి.

ప్రస్తుతం నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ మేరకు ముంబాయి, పుణె, హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్, ఢిల్లీ, వారణాసి హైస్పీడ్ రైల్వే కారిడార్లు అందుబాటులోకి రానున్నాయి. త్వరలోనే హైస్పీడ్ రైల్వే కారిడార్ల పనులకు టెండర్లు పిలువబోతున్నట్లు కూడా ఆర్థిక శాఖ మంత్రి లోక్‌సభలో ప్రకటించారు. ఇందుకోసం 2,93,030 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించారు. హైస్పీడ్ రైళ్లు అందుబాటులోకి వస్తే చెన్నయ్ నుండి బెంగళూరుకు 1గంట 13 నిముషాల్లో చేరుకోవచ్చు. ఇక హైదరాబాద్ నుండి బెంగళూరుకు రెండు గంటల్లో చేరుకోవచ్చు. దక్షిత భారతంలో సౌత్ హైస్పీడ్ డైమండ్ నెట్‌వర్క్ కింద ఈ కారిడార్లను అభివృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం దేశంలో భోపాల్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్, గాటిమన్ ఎక్స్‌ప్రెస్, భోపాల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు హైస్పీడ్‌తో అందుబాటులో ఉండగా, ఖజురహో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 160 కిలోమీటర్ల వేగంతో తుగ్లకాబాద్-ఆగ్రా మధ్య నడుస్తోంది. ముంబాయి-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్వే కారిడార్ 508 కిలోమీటర్ల పొడవున నిర్మాణంలో ఉండగా 2028-29 నాటికి ఈ పనులు పూర్తవుతాయని అంటున్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో కొత్తగా ప్రతిపాదించిన హైస్పీడ్ రైళ్లు కూడా అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## శ్రీశైలం డ్యాం వద్ద నూతన దర్గా నిర్మాణం అనేది అవాస్తవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యాం దిగువన్న గల లింగాలగట్టు వద్ద నూతన దర్గా నిర్మాణం చేపట్టారు అనేది కేవలం అపోహ మాత్రమేనని లింగాలగట్టు మత్స్యకార గ్రామ కొందరు ప్రజలు, మండల అధికారులు పేర్కొన్నారు.ఇటీవల కాలంలో కొందరు సోషల్ మీడియాలో రకరకాల అపోహలు ఓ దర్గా నిర్మాణం జరిగిందని వైరల్ చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో ఈ నెల 14న చలో శ్రీశైలానికి హిందూ సంఘాల నాయకులు, శివభక్తులు సోషల్ మీడియా ద్వారా పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ శ్రీనివాసులు,సున్నిపెంట సీఐ గంటా సుబ్బారావు తమ సిబ్బంది,మత్స్యశాఖ సిబ్బందిచే మంగళవారం లింగాలగట్టులో వాస్తవ పరిస్థితులను విచారించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు లింగాలగట్టు గ్రామ ప్రజలు..డ్యామ్ నిర్మాణ సమయంలో ఇక్కడ ఒక కట్టడం మాత్రమే వెలసిందని అది దర్గానా..?సమాధి..?అనేది తమకే తెలియదని,ఇక్కడ ఎటువంటి పూజలు జరగటం లేదని,కొందరు సోషల్ మీడియాలో కేవలం లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు.భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఏదైనా నిర్మాణం జరిగితే తామే సహించమని అన్నారు.గత కొద్దిరోజుల క్రితం స్థానికంగా ఉండే యువకులు క్రికెట్ టోర్నమెంట్ పెట్టుకొని దానికి సంబంధించిన సామాగ్రి కుర్చీలు తదితర సామాగ్రిని ఓకవర్ కప్పితాళ్లతో కట్టారని దాన్ని చూసిన కొందరు అపోహక్కు గురై అక్కడేదో నిర్మాణం జరిగిందని భ్రమ పడినట్లు తెలిపారు.ప్రస్తుతం ఇక్కడ వున్న కట్టడం గురించి తమకు కూడా పూర్తి స్థాయిలో తెలియదు అన్నారు. సంవత్సరంలో కొన్ని నెలలు అది నీటిలో మునిగిపోతుందన్నారు. ఈ విషయంపై తహశీల్దార్ మాట్లాడుతూ..శ్రీశైలం డ్యాం దిగువన ఎలాంటి నూతన దర్గా నిర్మాణం చేపట్టలేదని,అపోహలు సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని,ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ పేర్కొన్నారు.

## యూనివర్సిటీ ముఖద్వారం ఎదుట విద్యార్థిపై దాడి

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్:** రాయలసీమ యూనివర్సిటీ ముఖద్వారం ఎదుట యూనివర్సిటీ పీజీ రెండో సంవత్సరం చదువుతున్న ఓబులేసు అనే విద్యార్థి పై దాడి చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పోలీసుల వివరాల మేరకు యూనివర్సిటీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న బేతంచర్లకు చెందిన మహేష్ ఓ విషయం పై ఓబులేష్ పై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ మోహన్ కిషోర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను విచారించారు. ఓబులేసుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలలో అనుబంధం ఉంది. ఓబులేసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోతిరెడ్డిపాడు పర్యటనను విజయవంతం చేయండి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :**



జూపాడుబంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఆ పార్టీ నాయకులతో కలిసి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌ను చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ స్కీమ్‌ను నిలిపివేసి రాయలసీమకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ స్కీమ్ నిలిపివేతను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త దారా సుధీర్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పరశురాములు, నారాయణ రెడ్డి, నాగలక్ష్మి రెడ్డి, మునిరంగ, ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ బంగారానికి కేరాఫ్ ఎమ్మిగనూరు షరాఫ్‌బజార్ ..!!

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వారం రోజుల క్రితం బంగారం ధరలతో పోటీపడిన వెండి అమాంతంగా లక్షన్నరకు పైగా కిలో ధర పథనం అయ్యింది.. ఇక నాలుగురోజుల నుండి కూడా పసిడి ధరలలో హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి.. దీంతో రాష్ట్రంలో ఎక్కాడా లేని విదంగా ఎమ్మిగనూరు బంగారు దుకాణాలను మంగళవారం మూసివేసుకున్నారు. రానున్న 15 రోజుల్లో పెళ్ళిళ్ల సీజన్ ఆరంభం కానున్న నేపద్యంలో నగల్ల వ్యాపారాలను నిలిపివేసి దుకాణాలను బంద్ చేసుకున్న నేపద్యంలో వినియోగ దారుల్లో ఆందోళన నెలకుంది. రోజుకో రేటు ఆన్‌లైన్‌లో కనిపిస్తున్న నేపద్యంలో వ్యాపారులు బెంబేలు ఎత్తుతున్నారు. అన్‌లైన్‌లో ఓ రేటు ఉండటం, మధ్యవర్తులతో కొనుగోలు చేస్తున్న వ్యాపారుల దగ్గర మరో రేటు తోనే వ్యాపారుల, వినియోగదారుమధ్య చిక్కు వచ్చిపడింది. అక్కడున్న ధరల వ్యత్యాసంతో వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు. వ్యాపారులు వినియోగదారులకు సరైన సమాదానం చెప్పలేక ఏకంగా దుకాణాలు మూసివేసినట్లు వ్యాపార వర్గాలు తెలుపుతున్నప్పటికి ఎమ్మిగనూరు చుట్టుపక్కన ఎక్కడా మూసివేయని బంగారు దుకాణాలు ఇక్కడ ఒక్కటే ఎందుకు మూసివేసుకున్నారనే వాదన లేకపోలేదు. నగలు కొనుగోలు చేసిన వినియోగదారులు ధరలు తగ్గుతున్న నేపద్యంలో వెనకకు తీసుకోవాలనే ఒత్తిళ్లు చేస్తున్న నేపద్యంలో వ్యాపారుల్లో పాలుపోవడంలేదు.. అసలే జిల్లాలో అధికంగా దొంగ బంగారు వ్యాపారాలు కొనసాగించే ఎమ్మిగనూరు షరాఫ్ బజారుకు ఓ ప్రత్యేకత ఉన్నా ఎందుకు వారి వ్యాపారాలను బంద్ చేసుకున్నారో అని మేదావులను ఆలోచనలో పడిసిందనే చెప్పాలి.. దొంగ బంగారు కొన్నవారిపై ఠాణాల్లో చాలానే కేసులు ఉన్నాయన్న అక్షర సత్యం .. అలాంటి వ్యాపారులు ఉన్న బజారులో దుకాణాలు కట్టేయడం ఎన్నాళ్లు అనేది తెలియాలి..

# అక్రమ గోవధశాలలపై కఠిన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

లలితాబాయి, డిఇఓ జనార్ధన్‌రెడ్డి, జంతుసంరక్షణ కమిటి సభ్యులు లక్ష్మీనారాయణ, అఖిల, బసవరాజు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పశువుల ఆహార సరఫరా, గోశాలల నిర్వహణ, వీధి శునకాల నియంత్రణకు అవసరమైన నిధుల సమీకరణపై సమగ్ర వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో సుమారు 30 వేల వీధి కుక్కలు ఉన్నాయన్నారు. వీటి కారణంగా నందికొట్కూరు, బనగానపల్లె, బేతంచర్ల మండలాల్లో కుక్కల కాటుతో చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జంతువుల జనన నియంత్రణ చర్యలు తప్పని సరిగ్గా చేపట్టాలన్నారు. ముఖ్యంగా వీధి కుక్కలకు స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని ఆదేశించారు. లక్ష్మీనారాయణ, అఖిల మాట్లాడుతూ వ్యాక్సినేషన్ కోసం పట్టుకున్న కుక్కలను అదే వీధిలో వదిలేలాల చర్యలు తీసుకోవాలని కోరారు. స్టెరిలైషన్ గన్స్ వినియోగం, వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం, అక్రమ గోవధశాలల నిర్మూలన దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అక్రమ కార్యకలాపాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నంద్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అక్రమ గోవధ, పందుల వధశాలలు కొనసాగుతున్నాయని తెలిపారు. మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని గాంధీనగర్ నుంచి రైల్వే లైన్ నుంచి ఐదు అక్రమ వధశాలలు పని చేస్తున్నాయన్నారు. రెండవ పోలీసుస్టేషన్ పరిధిలోని జోసఫ్ కాన్వెంట్ సమీపంలో అక్రమ గోవధ జరుగుతుందని వివరించారు. 1వ పోలీసుస్టేషన్ పరిధిలోని నడిగడ్డ ప్రాంతంలో 12 అక్రమ గోవధశాలలు బహిరంగంగానే వధిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. చాంద్‌బడా ప్రాంతంలో ప్రతిరోజు రోడ్డుపై గోమాంసం విక్రయం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జంతు సంరక్షణ చట్టం క్రింద ఏర్పాటైన కమిటి నియమ నిబంధనలు, విధి నిర్వహణ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో సభ్యులకు వివరించారు.

## సీమకు అక్కరకురాని రాయలసీమ ఎత్తిపోతల పథకమెందుకు..?

(మొదటి పేజి తరువాయి)

చెరువును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాలప్రతినిధులు, రైతులు,రైతుసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టులను ముందుచూపుతోనే నీరు నింపుకున్నారని రైతులకు సాగునీటి కష్టాలు లేకండా చెయ్యడమే ధ్యేయంగా ముందుకు కూటమి ప్రభుత్వం పోతుందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంతో కర్నూలు, అనంతపురం జిల్లాలకు చుక్క సాగునీరు కూడా అందదు అనే వాస్తవాలు వైకాపా నాయకులు ఎందుకు రెండు జిల్లాల వాసులకు తెలుపడం లేదని ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైకాపా చేస్తున్న ప్రచారం రాజకీయ రంగులు పులమడం తప్ప మరోకటి లేదన్నారు. రాయలసీమలోని కాలువలు, చెరువులు ,రిజర్వాయర్లు, లిఫ్ట్ ద్వారా సాగునీటి వ్యవస్థలను అందుబాటులో ఉంచామన్నారు. రూ. 12,441 కోట్లతో సాగునీటి పనులకు రూపకల్పన చేపట్టి రైతులకు భరోసాగా కూటమి ప్రభుత్వం నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా జిల్లా ఉపాద్యక్షులు బాస్కర్ల చంద్రశేకర్, ముగతి ఈరన్నగౌడు, కాశీంవలి, దర్మాపురం గోపాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు మహేష్‌కుమార్ , బందేనవాజ్, మాదవరావు దేశాయి, నరసన్నగౌడు, తదితరులు పాల్గొన్నారు.

# టీనా పోలీసు ( డాగ్) జాగీలం మృతి

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లా పోలీసుశాఖలో 2014 నుండి 2023 వరకు 9 సంవత్సరాల పాటు కర్నూలు, నంద్యాల జిల్లాలలో సేవలందించినపోలీసుడాగ్‌టీనామంగళవారంమధ్యాహ్నం వయస్సుపై బడి(వృద్ధాప్య కారణాలతో)కర్నూలు వెటర్నరీ హాస్పిటల్ కొరకు చికిత్స నిమిత్తం తీసుకెళ్ళగా హాస్పిటల్ లో మృతి చెందింది. ల్యాబ్ బ్రీడ్ జాతికి చెందిన ఫిమెల్ జాగీలం. ఈ సంధర్భంగా టీనామృతదేహానికి దిన్నేదేవరపాడు దగ్గర గల జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలోఎఆర్ పోలీసు అధికారులు మరియుడాగ్‌స్క్వాడ్ పోలీసు సిబ్బంది కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీనా పోలీసుశాఖ డాగ్ స్క్వాడ్ లో ఉన్నప్పటి నుండి వివిధ విఐపిలబందోబస్తులు,మందుపాతరలను పసిగట్ట డంలో, ప్రధాన మంత్రి , ముఖ్యమంత్రి బందోబస్తులలో మంచిసేవలందిం చింది.ఎలక్షన్ విధులు,శ్రీశైలంశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు, విఐపి విజిట్స్,మంత్రాలయం, తిరుమల బ్రహ్మోత్సవాలలో సమర్ధవంతంగావిధులునిర్వర్తిం చిందని పోలీసు అధికారులు కొనియాడారు.





2013 లో 10 నెలల పాటు తెలంగాణ- మొయినా బాద్ ఐఐటి లో కఠోర శిక్షణ పూర్తి చేసుకుని 2014 లో పూర్వపు ఎస్పీ ఆకె రవికృష్ణ సమయంలో జిల్లా కు వచ్చింది.టీనా (పోలీసు జాగీలం) కర్నూలు జిల్లాకు వచ్చినప్పటి నుండి డాగ్ హ్యాండ్ లర్ గా ఉన్న ఎఆర్ కానిస్టేబుల్ సుంకిరెడ్డి డాగ్ మృతి సంధర్భంగా కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు, ఆర్ ఎస్సైలు , డాగ్ స్క్వాడ్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సిలిండర్ పేలి నలుగురికి గాయాలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**

నగరంలోని బండిమెట్ట ప్రాంతంలో సిలిండర్ పేలి నలుగురుకి గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలపిన వివరాల మేరకు గాయిత్రి బాయి అనే మహిళ ఇంట్లో చిన్న కిరాణ షాపు, కూరగాయల వ్యాపారం చేసుకుంటుంది. రాత్రి శివస్వాములకు బిక్ష పెట్టాలని వంట చేయడానికి గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ మారుస్తుండగా దేవుని పటాల వద్ద ఉన్న దీపం సిలిండర్‌పై పడడంతో మంటల చెలరేగి నలుగురు తులసి, లలితాబాయి, కిట్టు, లక్ష్మీలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం

**గడివేముల మేజర్ న్యూస్:** మండలం లోని తిరుపాడు గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుండి పరమేశ్వరుడి అనుగ్రహంతో మరియు గ్రామ ప్రజల, సహాయార్థుల సహకారములతో శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు అన్న ప్రసాద వితరణ, ఉచిత మందుల పంపిణి కార్యక్రమం చాలా విజయవంతం నిర్వహించడం జరిగింది.ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా శుక్రవారం నుండి ఈ దైవా కార్యక్రమం చేయుటకు నిర్ణయిచటం జరిగిందని కార్యనిర్వాహన సభ్యులు బొమ్మన యుగంధర్ రెడ్డి, బొమ్మన మురళీధర్ రెడ్డి, బివిఎన్ రాజు,శివ, సునీల్ తెలిపారు. ఫిబ్రవరి 06 తేదీ నుండి నంద్యాల, నందికొట్కూరు రూట్ లో వెళ్లే ప్రతి శివస్వాములు మరియు భక్తులు ఈ సేవకార్యక్రమ అతిద్యాన్ని స్వీకరించి, అలాగే మీకు తెలిసిన వారికి, ఈ రూట్ లో వెళ్లే వాళ్ళకి కూడా తెలియజేస్తూ అందరు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజాహితకరం - బీజేపీ

**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని బిజెపి జిల్లా కార్యదర్శి నాగ మోహన్ రెడ్డి అన్నారు.బేతంచెర్ల పట్టణంలో బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండలాధ్యక్షుడు దాదగళ్ళ ఆంజనేయులు, టౌన్ అధ్యక్షుడు అశ్వర్ధ నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అమరావతి నిర్మాణానికి రూ.1500 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.3300 కోట్లు కేటాయించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు.బీజేపీ నాయకుడు ఉపేంద్ర మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అనుసంధానిస్తూ రెండు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అనుమతి ఇవ్వడం, ఆదాయ పన్ను స్లాబ్ రేట్లు తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ఊరట కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సీనియర్ అడ్వకేట్ నందిపల్లె నారాయణ, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు కోట్ల హరికృష్ణ, కార్యదర్శి ఎం.ఎన్. రాజు, ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ, యువ నాయకులు మోహన్ రావు, అరుణ్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న శక్తిటీమ్ సభ్యులు, గోనెగండ్ల సీఐ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క విద్యార్థి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అలాంటప్పుడే శారీకర, మానసిక వికాసం వస్తుందని గోనెగండ్ల సీఐ చంద్రబాబు, శక్తి టీమ్ ఏఎస్ఐనటరాజ్, ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో శక్తి టీమ్ సైబర్నేరాలు, డ్రగ్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్నాయి కావున ప్రతి విద్యార్థి చదువు పై శ్రద్ధ పెట్టాలని 10వ తరగతి నే ఉన్నతి విద్యకు పునాధి లాంటిదని వారన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు.నేటి యువత మత్తుపదార్థాలను వాడటం వల్లవారి జీవితాలను ఇబ్బందుల్లోకి తీసుకువెలుతున్నారన్నారు. విద్యార్థులు చెడుఅలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవితవిదానాన్ని అవలంబించాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల నడవడిక పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని కోరారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ ఒక వ్యక్తినే కాదు సమాజాన్ని, కుటుంబాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో పీడీ జాకీహుసేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దిశా నిర్ధేశం చేసేందుకే కొనసాగిస్తున్నాం

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్ న్యూస్ :** భారతదేశ అత్యంత చారిత్రక మైన వేదికగా కొనసాగిస్తూ, దిశానిర్దేశం చేసేందుకేకొనసాగింపు చేపట్టడంసంతోషాన్నిచ్చిందని బ్లెండర్స్ ప్రైడ్ సీఎంవో పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్నమైన ఫ్యాషన్ షోలను నిర్వహించినట్లు చెప్పారు.తన ఫ్యాషన్ టూర్‌ను 3 ప్రధాన నగరాల వ్యాప్తంగా ఫ్యాషన్ అనుభవాలు విజయ వంతంగా పునర్నిర్వచించి, మైమరిపించే విధంగా అధునాతనమైన మార్గంలో ఫ్యాషన్ ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేసిందని చెప్పారు. భవిష్యత్తు పరిణామాలకు నాంది పలికే ద వన్ ఎండ్ ఓన్లీ ( ఒకే ఒక్కటి)ని సృష్టించిన మూడు వినూత్నమైన కథనాలను సమర్పించిందని అన్నారు. ఎఫ్ డి సి ఐ చైర్మన్ సునీల్ సేఠి మాట్లాడుతూ ఫ్యాషన్ టూర్‌తో తమ సహాయ సహకారాల పట్ల ఎంతో ఉత్సాహంతో ఉన్నామన్నారు సృజనాత్మకత, సంస్కృతిని వేడుకగా జరుపుకునే వైవిద్య భరితమైన డిజైన్ దృక్కోణాలను ఒకే చోటికి చేర్చి, దేశ భవిష్యత్తు ఫ్యాషన్ కు వడిని కూర్చుందన్నారు.

## బడ్జెట్‌లో బకాయిలకు నిధులివ్వాలి

**ఎమ్మెల్సీ ఇషాక్ బాషా కు వినతిపత్రం అందజేసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన సుమారు రూ 35 వేల కోట్ల బకాయిలను ఫిబ్రవరి 14న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్సీ ఇసాక్ బాషాను కలిసి సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న 4 విడతల కరువు భత్యం సరెండర్ లీవులతో పాటు కొత్త పీఆర్సీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎన్నికల హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్సీ స్పందిస్తూ.. మండలి వేదికగా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రతినిధులు, మహిళా, పెన్షనర్ల విభాగం నేతలు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**– ఎస్.ఈ ససుధాకర్ కుమార్**


కరెంటోళ్ల జనబాటలో పాల్గొన్న ఎస్.ఈ, ఎ.డి.ఈ లు, సిబ్బంది

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని నంద్యాల జిల్లా ఎస్.ఈ సుధాకర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఈ సుధాకర్ కుమార్ మాట్లాడుతూ మంగళవారం మండల పరిధిలోని గుండుపాపల గ్రామంలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని ఎ.ఈ రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జనబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్యలపై ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని గ్రామంలో కరెంటు పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్‌లు అవసరమైనచో తమ దృష్టికి తీసుకొని రావాలని వాటిని అవసరం మేరకు పరిష్కరించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని రైతులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ సుధాకర్ కుమార్, ఎ.డి.ఈ సతీష్ కుమార్ రెడ్డి, ఎ.ఈ రామ్మోహన్, లైన్ ఇన్స్‌పెక్టర్ కుక్కలయ్య, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ రాజకీయ విషప్రచారం చేస్తుంది

**– నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి**

**– రాయలసీమలో త్రాగు, సాగునీటికి కొరత లేదు –ఎమ్మెల్యే గిత్త జయసూర్య**


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్‌సిపి నాయకులు పోతిరెడ్డిపాడు రాయలసీమ ఎత్తిపోతలపై కేవలం రాజకీయం కోసం విష ప్రచారం చేస్తున్నారని, రాయలసీమ ప్రాంతంలో సాగు, త్రాగు నీటికి ఎలాంటి కొరత లేదని నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తజయసూర్యలు అన్నారు. మంగళవారం మండల పరిధిలొని పోతిరెడ్డి రెగ్యులేటర్ సమీపంలో ఉన్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు సందర్శించి పరిశీలించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు రాయలసీమలో ఉన్న అన్ని నీటి ప్రాజెక్టులు జలాశయాలు నీటితో నిండి కళకళలాడుతున్నాయన్నారు. అయితే వైఎస్ఆర్‌సీపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం నీటి సంక్షోభాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్న విధానం ప్రజలందరికి తెలుసునని ఆయన అన్నారు. రాయలసీమ అంతటా రైతులకు కావాల్సిన నీటి వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగుతున్న విధానాన్ని రైతులు చూసి మరింత విశ్వాసాన్ని రైతులు చూపిస్తున్నారు కాబట్టి కూటమీ ప్రభుత్వం మరింత బలపడుతుందని ఆమె అన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ రాయలసీమ లో ఎలాంటి నీటి కొరత లేదని కానీ వైసీపీ తన స్వార్థ రాజకీయాల కోసం కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న కాల్వలు , జలాశయాలు నీటితో నిండి రైతులకు అందిస్తున్నామన్నారు. వైసీపీ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పున:ప్రారంభించాలనే వాధన కేవలం వారి రాజకీయ స్వార్థం అని ఎక్కడ కూడ రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు క్షేత్ర స్థాయిలో నీరు అందించేలా కూమిటి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం హాయాంలో సాగునీటి పనులను నిలిచి వేసి ఇప్పుడు నిరసనకు దిగడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రస్తుతం మన కూటమి ప్రభుత్వం 12441వేలకోట్ల విలువైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులకు సాగునీటి లభ్యతకు రైతులకు హామీ ఇచ్చిందన్నారు. ఈరోజు ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా పొలాలకు సాగునీరు అందుతుందని రైతులు వ్యవసాయ పనులు సాఫిగా సాగుతున్నాయని, ఇది కేవలం వైసీపీ నాయకుల ఆరోపణలు మాత్రమేనని వారి ఆరోపణలు వాస్తవ పరిస్థికి భిన్నంగా ఉన్నాయని ఎమ్మెల్యే గిత్తజయసూర్య అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీర్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వరయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మీ, బీసీ కమిటి చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ జాకీర్ ఉశేన్, రమేష్‌రెడ్డి, జిల్లా నాయకులు జమీల్,శ్రీనివాసులు, మహేశ్వర్‌రెడ్డి, రవికాంత్, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాముడు, దేవసహాయం, పెద్దన్న, సుధాకర్, నారాయణరెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాసగౌడు, ప్రభాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలో కత్తెరపురుగు నివారణ చర్యలు పాటించాలి



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు నివారణ చర్యలు పాటించాలని రైతు సోదరులకు సూచించారు.మంగళవారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతు సోదరులకు పలు సూచనలు,సలహాలు సూచించారు. ముఖ్యంగా రబి సీజన్ లో పంటలను ఈ –క్రాప్ నమోదు చేసుకోవాలని,అదేవిధంగా మొక్క జొన్న,శనగ పంటలను పరిశీలించి పంటలలో ఆశించు తెగుళ్ళు,పురుగుల నివారణ చర్యలు పాటించాలాని, అందుకు ఇమా మెక్టిన్ బెంజోయేట్ 80గ్రాములు, లేదా స్పైనో సాడ్ 60ఎంఎల్ వాడాలని, గొంగళి పురుగు నివారణకు రెండు కిలోల బెల్లం, పది కిలోల థౌడ్,రెండు లీటర్ల నీటిలో ఇరవై నాలుగు గంటలు పులియబెట్టి తదనంతరం పంటపై సుడులు తడిచే విదంగా పిచికారీ చేసుకోవాలని సూచించారు.ఏఈఓలు శిరీష, హిమబిందు,మరియు గ్రామ రైతు సేవ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రవిసాగర్,శేఖర్ తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై

## కేసు నమోదు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** సోషల్ మీడియాలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పరిదెంపాడు మధుపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సిఐ పార్థసారథి తెలిపారు. ఆయన మాట్లాడుతూ పరిదెంపాడు గ్రామానికి చెందిన మధు అనే వ్యక్తి మంత్రి టీజీ భరత్‌పై ఇన్‌స్ట్రాగ్రామ్‌లో అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మనస్తాపానికి గురైన జొహరాపురంకు చెందిన రాంప్రతాప్ వన్ టౌన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధుపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## గ్రూప్-2 ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించిన ఎమ్మెల్యే


ఉద్యోగాలు సాధించిన వారిని అభినందిస్తున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గ్రూప్ 2లో ఆణిముత్యాలుగా నిలిచిన సోనియా, విజయలక్ష్మి, నేహా, మహబూబ్ బాషా తో పాటువారి కుటుంబసభ్యులను మంగళ వారం ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సత్కరిం చారు. అనంతరం వారితో మాట్లాడి వారు ఎలా విజయం సాధించారన్నది అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకో వాలని, మీ అందరినీ ఆదర్శంగా తీసుకొని ఇంకా ఎంతోమంది ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని యువతీ యువకులు మంచి ఉద్యోగాలు సాధించాలని భూమా అఖిలప్రియ ఆకాం క్షించారు. సత్కరించిన భూమా అఖిల ప్రియకు ఉద్యోగాలు సాధించినవారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సూర్య
బుధవారం | 04 ఫిబ్రవరి 2026

## బండలాగుడు పందెంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో శ్రీతాతాలాలు స్వామి ఉరుసు సందర్భంగా వృషభాలకు నిర్వహించిన బండలాగుడు పోటీలలో పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామానికి చెందిన బి.ఎస్.ఎస్ రెడ్డి వృషభాలకు ప్రథమ బహుమతి నిలిచి రూ.50వేల నగదు బహుమతిని అందుకున్నారు.అలాగే ద్వితీయ స్థానం సాధించిన కర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన శశాంక్‌శ్రేయ వృషభాలు రూ.30వేల నగదు బహుమతిని కైవసం చేసుకున్నాయి.తృతీయ స్థానంలో నంద్యాల జిల్లా బేతంచెర్లకు చెందిన మేకల బానుజీ వృషభాలు రూ.20వేల నగదు బహుమతి నాల్గవ స్థానంలో సి.బెలగల్‌కు చెందిన భద్రవిజయ్ భాస్కర్ వృషభాలకు రూ.15వేల నగదు ,ఐదవ స్థానంలో వడ్డూమాన్ ఆంజనేయ రెడ్డి వృషభాలకు రూ.10వేల బహుమతిని దక్కించుకున్నాయి.అలాగే ఆరవ,ఏడవ స్థానం సాదించిన వృషభాల యజమానులకు బహుమతులను అందజేశారు.బహుమతుల పంపిణీ కార్యక్రమంలో చిట్యాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

**:- ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడుతుంది- డా. జానకిరామ**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రోజు రోజుకు క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, జిఐ అంకాలజీ, అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపిక్, హెచ్‌పిబి సర్జరీ, బారియాట్రిక్ సర్జరీ డా. జానకి రామ తెలిపారు. నేడు అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం రోజున మనం ఒక చేదు నిజాన్ని తెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ దేవుడి శాపం కాదని చాలా సందర్బాల్లో అది మన ప్లేట్‌లోనే మొదలవుతుందన్నారు. నేడు కర్నూలు వంటి పట్టణాల్లో కూడా శస్త్ర చికిత్స వైద్యులు చూస్తున్న దృశ్యం భయంకరంగా మారుతుందన్నారు. కడుపు, పెద్ద పేగు(కోలన్) క్యాన్సర్, చిన్న పేగు క్యాన్సర్‌లు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. ఇవి ఇక పెద్ద నగరాలకే పరిమితం కావడం లేదని, 30-40ఏళ్ల వయసులోనే రోగులు ఆపరేషన్ థియేటర్‌కి చేరుతున్నారన్నారు. శస్త్ర చికిత్స వైద్యుడు క్యాన్సర్‌ను సృష్టించడని అది చాలా ఆలస్యంగా వచ్చినప్పుడు తొలగించడానికి ప్రయత్నిస్తాడన్నారు.



డాక్టర్ జానకిరామ, కిమ్స్ హాస్పిటల్

## ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ కు ఘనంగా సన్మానం



ఎమ్మెల్యే కేఈ సన్మానిస్తున్న మహిళా అధ్యక్షురాలు ఈరమ్మ

**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :** పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యామ్ కుమార్ కు టిడిపి మహిళా అధ్యక్షురాలు రాతన ఈరమ్మ మంగళవారం శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. 108 చెరువులకు హంద్రీనీవా ప్రాజెక్టు నుండి నీళ్లను నింపే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ రాతన చెరువును పరిశీలించేందుకు రాతనకు వచ్చారు. ఈ సందర్భంగా రాతన గ్రామానికి చెందిన టిడిపి మహిళా అధ్యక్షురాలు రాతన ఈరమ్మ ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ కు ఘన స్వాగతం పలికి,శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ ఎంతో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, టిడిపి రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, టిడిపి నాయకులు తిరుపాల్ నాయుడు, ఈరన్న స్వామి, మైరాముడు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్,మేజర్‌న్యూస్:** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు సత్యసాయి జిల్లా వాస్తవ్యులు బద్దిల శ్రీకాంత్ ధర్మపత్ని అరుణ వారి కుటుంబ సభ్యులు రూ. 25,116/- విరాళాన్ని ఆలయ కమిటీ ఛైర్మెన్ పి.వి నాగార్జున రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

# వైభవంగా శివ నగరోత్సవం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని బళ్లారి చౌరస్తాలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శివ నగరోత్సవం శివదీక్ష స్వాములు మంగళవారం వైభవంగా నిర్వహించారు. రాత్రి ఈశ్వరునికి అభిషేకం చేసి పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరణ చేశారు. ఓం నమ శివాయ..శివాయ నమః..శివ పంచాక్షరి మంత్రాన్ని శివ దీక్ష స్వాములు పఠించారు. శివ నగరోత్సవం చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ మీదుగా బంగారు పేట వరకు చేశారు. అక్కడ నుంచి తిరిగి చౌరస్తా వరకు భజనలు చేస్తూ చేరుకుంది. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి పి దినేష్ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో శ్యామ సుందర శర్మ, హరిస్వామి, ఉమా మహేశ్వరగౌడ్, శ్రీనివాసులు, శివ స్వాములు పాల్గొన్నారు.

## గ్రూప్-2 సాధించిన లింగూట్ల నేహను అభినందించిన ఎమ్మెల్యే అఖిలప్రియ

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని చాకరాజువేముల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు లింగూట్ల రమణయ్య కూతురు లింగూట్ల నేహ గ్రూప్-2లో ఎ.ఎస్.ఒగా ఉద్యోగం సాధించిన సందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ లింగూట్ల నేహను కుటుంబ సభ్యులను సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ లింగూట్ల నేహ స్ఫూర్తితో నియోజకవర్గంలోని విద్యార్థులు యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నేహ కృషి, పట్టుదల ప్రశంసనీయమని అదే సమయంలో లింగూట్ల నేహకు అండగా నిలిచిన వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుంటారనడానికి లింగూట్ల నేహ ప్రత్యేక్ష సాక్ష్యమన్నారు. మరింత కష్టపడి పనిచేసి మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, లింగూట్ల నేహ, లింగూట్ల రమణయ్య, కె.సి డిస్ట్రిబ్యూటరీ కమిటి ఉపాధ్యక్షులు లింగూట్ల వెంకటనాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



లింగూట్ల నేహను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

# ఎంటైర్ ఫ్యామిలీ సర్వేకు అందరూ సహకరించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న ఎంటైర్ ఫ్యామిలీ సర్వేకు గ్రామ ప్రజలు అందరు సహకరించాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ భవనంనందు మండలంలోని పలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బదితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 30 తేది వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఎంటైర్ ఫ్యామిలి సర్వే చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు చేపడతారని అన్నారు. గత నాలుగేళ్ల క్రితం ఈ సర్వే ను వలంటీర్లుతో గత జగన్ ప్రభుత్వం చేపట్టంది. అయితే ఆ సర్వే పూర్తి గా తప్పులు తడకలుగా ఉండటం నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వ వ థకాలు అందక పోవడం జరుగుతుందని ప్రభుత్వం గ్రహించి కొత్తగా మళ్ళీ ఎంటైర్ ఫ్యామిలీ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కావున సిబ్బంది సర్వేకు ఇంటి కి వచ్చినప్పుడు సహకరించాలని కోరారు. అలాగే 18 గ్రామాలకు చెత్త ను సేకరించే పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన, పలు గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో మణిమంజరి

# సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

**- 5న పోతిరెడ్డిపాడు బహిరంగ సభ పోస్టల్ ఆవిష్కరణ**
**- ఎమ్మెల్సీ ఇసాక్ బాష, దేశం సుధాకర్‌రెడ్డి**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాష డిమాండ్ చేశారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 5న పోతిరెడ్డిపాడు భారీ బహిరంగ సభ పోస్టర్‌ను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దేశం సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మాబున్ని సా, మున్సిపల్ వైస్ చైర్మెన్ గంగిశెట్టి విజయ్‌కుమార్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి సోమశేఖర్ రెడ్డితో కలసి విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ సీమకు చంద్రబాబు ద్రోహం చేస్తున్నారన్నారు. సీమ వాసి అయిన చంద్రబాబు నాయుడు చరిత్రలో ద్రోహిగా నిలిచిపోతారన్నారు. చంద్రబాబు తెలంగాణా ముఖ్యమంత్రితో చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. సీమ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయకుండా ఆపారన్నారు. సీమ రైతాంగానికి, సీమ ప్రజలకు, రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారన్నారు. దేశం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీమ ప్రాంతానికి రావాల్సిన సాగునీటి వాటా కోసం, హక్కుల కోసం వైసీపీ నిరంతరం పోరాడుతుందన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన పోతిరెడ్డిపాడు బహిరంగ సభకు సీమ ప్రాంత రైతాంగం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షులు రసూల్ ఆజాద్, జిల్లా కార్యదర్శి దేవనగర్ బాష, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, క్రిస్టియన్ మైనార్టీ వైసీపీ జిల్లా అధ్యక్షులు కారు రవికుమార్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు రమణ, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు మనోజ్‌కుమార్, అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రామచంద్రుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# అనాథలకు సాయం చేస్తే భగవంతునికి సేవ చేసినట్లే

**- బూదూరు వైసీపీ నేత జక్కయ్య**
**- అనాథ ఆశ్రమానికి రూ.20వేలు ఆర్థిక సహాయం**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్న అనాథలకు సాయం చేస్తే ఆ భగవంతునికి సేవ చేసినట్టే అని బూదురు గ్రామ వైసీపీ నేత జక్కయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన బూదురు స్వగృహంలో ఎమ్మిగనూరులో ఉన్న పూలే అంబేద్కర్ ఎడ్యూకేషనల్ సొసైటీ అనాథ ఆశ్రమానికి రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనాథలకు సాయం చేస్తే ఆ భగవంతుడు మన కుటుంబాలకు మేలు చేస్తాడన్నారు. రాబోయే కాలంలో తన శక్తి మేరకు సహాయం చేస్తానన్నారు. ఇలాంటి సేవ చేసే వారిని ప్రొత్సహించాలన్నారు. ఎమ్మిగనూరులోని పూల అంబేద్కర్ సొసైటీ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, సొసైటీ అధ్యక్షురాలు ప్రతిభా భారతి, సాతర్ల ప్రసాద్, కదిరి కోట సుందర్‌రాజు, సామేల్‌లకు ఆర్థిక సహాయం అందజేశారు. సంస్థ నిర్వాహకులు జక్కయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రమాదకరంగా మారిన ప్రధాన కోసిగి-ఆదోనిరోడ్డు

**-ఆర్ అండ్ బి రోడ్ ధ్వంసం**
**- వాహనాలు అదుపుతప్పితే అంతే..**

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి నుండి ఆదోనికి వెళ్ళే ప్రధానరహదారి ఆర్ అండ్ బి సిసిరోడ్డు పూర్తిగా దెబ్బతిని పూర్తిగా ధ్వంసం అవ్వడం జరిగింది. కోసిగిలోని శ్రీరేణుక యల్లమ్మ హోటల్ ఎదురుగా ఉన్న కోసిగి-ఆదోని ప్రధాన సిసిరోడ్డు ధ్వంసం కావడంతో వాహనదారులకు చాలా ఇబ్బందులుగా మారింది. ఆర్ అండ్ బి సిసిరోడ్డు ధ్వంసం కావడం వల్ల చాలామంది వాహనదారులు దానిలో పడి గాయాలకు గురికావడం కూడా జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో ఒక వాహనం వెళ్ళిన తరువాత మరో వాహనం వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని వాహనదారులు ఆరోపించారు. కొత్తగా వచ్చిన వాహనదారులు ధ్వంసమైన రోడ్డు కనిపించకపోవడంతో ఆరోడ్డుపై వెళ్ళి ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. దీనికితోడు ఈనెల 7న జాతర సందర్భంగా వాహనాల రద్దీ రోజు-రోజుకు పెరుగుతుంది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు చేయాల్సిన పరిస్థితి ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుంటే ఊరుకోం..

**ః– అంబటి వ్యాఖ్యలను ఖండించిన సోమిశెట్టి**


మాట్లాడుతున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అంబటి రాంబాబు ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోమని తగిన రీతిలో బుద్ధి చెబుతామని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం జిల్లా తెదేపా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశంలోనే సీనియర్ రాజకీయ నాయకుడు, ఎక్కువసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన చంద్రబాబునాయుడుని అంబటి రాంబాబు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరూ గౌరవించే వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని, వైసిపి నేతలు చేసిన తప్పును సమర్థిస్తూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సిగ్గు చేటన్నారు. వైసిపి నేతలు తల తిక్కతో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని, అలాంటి వారిపై న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మోహన్ బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** తిరుపతి మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుల కిడ్నాప్‌కు నిరసిస్తూ, ఆదోని పట్టణంలో ఎమ్మిగనూరు రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ, మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అది దారుణంగా దాడి చేసి కిడ్నాప్ చేయడం జరిగింది. మోహన్ బాబు యూనివర్శిటీలో అనేక సమస్యల మధ్య విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారి, ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఎవ రూ కూడ స్పందించకపోవడం చాలా దారుణం. ఈ రోజు మోహన్‌బాబు యూనివర్శిటీలో జరుగుతున్నఅక్రమాలను అరికట్టాలని, శాంతియుతంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్లిన మోహన్‌బాబు అనుచరులను ఎస్ఎఫ్ఐ నాయకులు కిడ్నాప్ చేయడం జరిగింది. కిడ్నాప్ చేసిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర్, నాయకులు కృప, రవి, సాయి, శీను, పాల్గొన్నారు.

# ఆధార్ అప్‌డేట్ స్పెషల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**అవుకుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన అవుకులో ఆధార్ అప్‌డేట్ స్పెషల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 04.02.2026 మరియు 05.02.2026వ తేదీన మరియు 06.02.2026వ తేదీన జిల్లా పరిషత్ బ్యాయ్స్ హైస్కూల్ నందు , 07.02.2026వ తేదీన జిల్లా పరిసత్ గర్ల్స్ హైస్కూల్ నందు నిర్వహిం నిర్వహిస్తారని కావున ఈ క్యాంపును పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# 5 నుండి ఉరుసు మహోత్సవం

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు మండలంలోని ఎర్రమల కొండల్లో వెలిసిన హజరత్ ఆ పాంశా వలి (టెక్కేస్వామి) ఉరుసు మహోత్సవాలు ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరగనున్నట్లు గూడాల సోదరులు మురళీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు సోమవారం తెలిపారు. మండలంలోని కునుకుంట్ల గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ఈ దర్గా ఉరుసు మహోత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. ఈ ఉత్సవాలకు అనంతపురం , కడప, నెల్లూరు,కర్నూలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5న గంధం, 6న ఉరుసు, 7న జియారత్‌తో ఉరుసు మహోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

# తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన వైయస్ఆర్సీపీ యువనేత జయ మనోజ్ రెడ్డి**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** తిరుమల లడ్డూ ప్రసాదంపై అసత్యపు ఆరోపణలు చేస్తూ హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదోని నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత జయమనోజ్ రెడ్డి పోలీసులను కోరారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు సోషల్ మీడియాలలో తప్పుడు కథనాలు ఆరోపణలు చేస్తూ ప్రజలను, భక్తులను తప్పుదారి పట్టించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జయ మనోజ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రసాదం కేసు విషయం న్యాయస్థానాల పరిధిలో ఉంది. అయినా కూటమి నాయకులు పదే పదే రెచ్చగేట్టేవిధంగా మాట్లాడటం, తప్పుడు ప్రచారాల వల్ల ప్రజల్లో విద్వేషాలు చెలరేగే ప్రమాదం ఉందన్నారు. అయితే తిరుమల లడ్డూలో పశువుల కొవ్వు కలిసిందని, కల్తీ జరిగిందని కూటమి నాయకులు చేస్తున్న ప్రచారాలు పూర్తిగా అవాస్తవమని ఇప్పటికే స్పష్టమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది తప్పుడు ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. కలియుగ దైవం తిరుమల శ్రీవారి లడ్డూ కోట్లాదిమంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అలాంటి పవిత్ర ప్రసాదంపై కూటమి నాయుకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలోని వైసీపీ నాయకుల ఇళ్ళపై దాడులకు


టూ టౌన్ సీఐకి ఫిర్యాదు చేస్తున్న యువనేత జయమనోజ్ రెడ్డి.

పాల్పడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, అక్రమాలపై ఉన్నంత శ్రద్ధ రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పన, పరిశ్రమలు, పెట్టుబడులు రాబట్టడం వంటి అంశాలపైన రాష్ట్ర అభివృద్ధిపైన కూటమి ప్రభుత్వం ఏమాత్రం దృష్టిసారించడం లేదని మండిపడ్డారు. కూటమి పాలనతో ఇప్పటికే ప్రజలు విసిగిపోయారని రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని యువనేత జయమనోజ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు దేవా, అడ్వకేట్ జీవన్, సబ్రేజ్, నాగరాజ్, సన్నీ, నర్సింహులు, చలపతి, తాయన్న, పరిగెల నారాయణ, ఉచ్చీరప్ప తదితరులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయల చెరువు గట్టు భద్రత కై చర్యలు తీసుకోండి

**-తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు. రైతులు డిమాండ్**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామంలో ఉన్న రాయల చెరువు గట్టు పై పెద్ద ఎత్తున ముళ్ళు కంప చెట్లు వల్ల గట్టుకు ప్రమాదం పొంచి ఉందని గట్టు భద్రతకు ఇరిగేషన్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలంటూ చిన్నతుంభళం గ్రామానికి చెందిన అయకట్టు రైతులు గ్రామస్తులు కలసి మంగళవారంఆదోని డివిజన్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇ. ఇ). వారికి వినతి పత్రం అందజేసినట్లు మాజీ ఎంపిటిసి. వైసీపీ మండల నాయకుడు కురువ ఎల్లప్ప ఆయకట్టు రైతులు గ్రామస్తులు తెలిపారు. అలాగునే.రాయల చెరువు గట్టుపై గత కొంతకాలంగా ముల్లకంపలు, పెద్ద పెద్ద చెట్లు విపరీతంగా పెరిగి, వాటి వేర్లు గట్టు లోపలకి లోతుగా విస్తరించడంతో చెరువు నీరు లీకయ్యే ప్రమాదం ఉందన్నారు.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చెరువు గట్టు బలహీనమయ్యే ప్రమాదం సంభవించే అవకాశముందని వారుఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాయల చెరువు గట్టు పక్కనే చిన్నతుంభళం గ్రామానికి ప్రధాన రహదారి ఉండటం వల్ల, గట్టు దెబ్బతినే పరిస్థితి ఏర్పడితే ప్రజల రాకపోకలకు, గ్రామస్తుల ప్రాణ భద్రతకు ఆస్తులకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఇది కేవలం గ్రామ సమస్య కాకుండా పబ్లిక్ సేఫ్టీ మరియు డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అంశమని వారు స్పష్టంచేశారు. అధేవిధంగ ఇరిగేషన్ శాఖ సంరక్షణలో ఉన్న



చెరువు గట్టును కాపాడటం చట్టబద్ధమైన బాధ్యత అని, అయినప్పటికీ ఇప్పటివరకు అవసరమైన నివారణ చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు.చెరువు గట్టుపై ఉన్న ముల్లకంపచెట్లను తక్షణమే తొలగించాలిచెట్ల వేర్ల వల్ల బలహీనమైన ప్రాంతాలను గుర్తించి మరమ్మత్తులు చేయాలిఅదే విధంగా, ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోకపోతే, ఎటువంటి ప్రమాదం జరిగినా దానికి ఇరిగేషన్ శాఖ అధికారులదే పూర్తి బాధ్యత అని వారు అన్నారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఉన్నత ఇరిగేషన్ అధికారులు న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు స్పష్టంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్నతుంభళంగ్రామ పెద్దలు, రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

**-రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రినారా లోకేష్, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్, కేంద్రంలోని వారిని మఠం, దేవస్థానం వారితో కలిపి ఆహ్వానిస్తామన్న భూమా అఖిలప్రియ**

**-బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశంలో దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఈ నెల 20నుంచి మార్చి 7వరకు జరిగేఅహోబిలబ్రహ్మోత్సవాలకుసంబంధించి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులను ఆదేశించారు. మంగళవారం దిగువ అహోబిలంలోని టీటీడీ కల్యాణ మండపంలో మఠం, దేవస్థానం ప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ఏర్పాట్లకు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. మొదటి సమీక్ష సమావేశంలో చర్చించిన విధంగా రెండో సమావేశం నాటికి ఏర్పాట్లలో పురోగతి ఉండాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య లోప నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రంలో అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతకు పెద్దపీటవేయాలని పోలీసులను కోరారు. మహిళలకు



బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే ,అధికారులు

స్నానపు గదులు, భోజన సదుపాయం, అంబులెన్స్ సదుపాయం అందుబాటులో ఉండాలని సూచించారు. క్షేత్రంలోమద్యం,సారా లేకుండ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో లాడ్జిల యజమానులు ఇష్టానుసారంగా బాడుగలు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో లాగే పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. లాడ్జిల్లో ఏ మేరకు బాడుగలు వసూలు చేయాలన్నది దేవస్థానం మఠం ప్రతినిధులతో చర్చించి ఒక రేటును నిర్ణయిస్తామన్నారు. ప్రతి లాడ్జి వద్ద బాడిగలకు సంబంధించి ఎంత వసూలు చేయాలో నోటీసు బోర్డు ఏర్పాటు చేయిస్తామన్నారు. క్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా మఠం, దేవస్థానం ప్రతినిధులు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అహోబిలం బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను మఠం, దేవస్థానం ప్రతినిధులతో కలిసి ఆహ్వానిస్తామన్నారు. అలాగే ముఖ్య అధికారులను, కేంద్రంలో ఉన్న ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ సౌకర్యాలపై ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. కళాకారులను ప్రోత్సహించేందుకు, భక్తులకు వినోదాన్ని అందించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్షేత్రం లోపలికి రాలేని వారికోసం కార్యక్రమాలను తిలకించేందుకు పెద్ద డిష్ ప్లే బోర్డులను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు. తన తరపున కలంకారిశాలువాపై నరసింహస్వామి పెయింటింగ్ వేపించి అహోబిలంనకు వచ్చిన ముఖ్య నాయకులకు శాలువాతో సన్మానించి ఆళ్లగడ్డలోని శిల్పా కళాకారుల చేతులమీదుగా శిల్పాలను అందజేస్తామని వెల్లడించారు. అహోబిలం బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలసికట్టుగా పని చేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విజ్ఞప్తి చేశారు. దేవస్థానం వారు భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఎండాకాలం కావడంతో భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేయాలని, క్షేత్రంలో కనీస వసతులు కూడా లేవని తమ దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశానికి టాటా కంపెనీ ప్రతినిధులు హాజరు కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. భక్తులు అహోబిల మఠం, దేవస్థానం వారికి పరిశుభ్రత విషయంలో సహకారం అందించి అన్ని అంశాల్లో అదే సహకారాన్ని వారి నుంచి పొందాలని అఖిల ప్రియ సూచించారు.అనంతరం అహోబిలంలో నూతనంగా నిర్మించబోతున్న రామాలయం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, రెవెన్యూ డివిజన్ అధికారి విశ్వనాథ్, దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వీఎల్ఎన్ రామానుజన్, దేవస్థానం ప్రధాన అర్చకులు క్రీడాంబి వేణుగోపాల్, ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్, ఆళ్లగడ్డ రూరల్ సీఐ రమణ, అటవీ, రెవెన్యూ శాఖ, విద్యుత్తు పంచాయతీరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం। 04 ఫిబ్రవరి 2026

# కూడళ్ల అభివృద్ధి ప్రత్యేక చర్యలు

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** నగరంలోని కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహన రాకపోకలు సులభతరం చేయడమే లక్ష్యంగా అవసరమైన ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటు చేసి వాటిని ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఆయన శివాజీ మహారాజ్ ఛత్రపతి(వై జంక్షన్) కూడలిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని కూడళ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కూడలిని రూ.54లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎస్ఈ రమణమూర్తి, డిసిపి వెంకటరమణ, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టీపీఈ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.


వై జంక్షన్ కూడలిని పరిశీలిస్తున్న కమిషనర్

# సీఎం చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటాం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ బృతి ఇస్తామని అపద్దపు హామీలు ఇచ్చిన సిఎం చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ ఈ నెల 7న కలుగొట్లలో జరిగే సభను అడ్డుకుంటామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కార్యాలయంలో శ్రీనివాసులు, సోమన్నలు మాట్లాడుతూ 2024ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రత్యేక జాబ్ క్యాలెండర్ పిలుస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలు పూర్తి చేస్తామని తప్పుడు హామీ ఇచ్చారన్నారు. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేసి యువతకు లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తామని గొప్పలు చెప్పుకున్నారు. ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లో స్థానిక యువతకు 70శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బేషన్న, నగర నాయకులు శ్రీకాంత్, అఖిల్, శివ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

# అక్రమ మద్యం ధ్వంసం

**డోన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమంగా తయారీ, నిల్వ, రవాణా చేయబడిన నిషేధిత మద్యం నిర్మూలన కార్యక్రమాన్ని డోన్ పట్టణంలో మంగళవారం చట్టబద్దంగా నిర్వహించడం జరిగింది. సీజ్ చేసిన అక్రమ మద్యాన్ని డోన్ పట్టణ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు ధ్వసం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రాముడు, డోన్ ఎక్సైజ్ సిఐ వరలక్ష్మి, నంద్యాల ఎక్సైజ్ సిఐ లక్ష్మణ్, డోన్ పట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై సోమశేఖర్, సిఐ ఇంతియాజ్‌భాషా, సిబ్బంది పాల్గొన్నారు.


అక్రమ మద్యాన్ని ధ్వసం చేస్తున్న పోలీసులు

# ఉపాధ్యాయ సమస్యలపై జాతీయ స్థాయి ఉద్యమం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 5న ఢిల్లీలో జాతీయ స్థాయి ఉద్యమం చేపడుతున్నట్లు ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అజయ్‌బేగ్ తెలిపారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో విద్యా హక్కు చట్టంలో సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. జాతీయ విద్యా విధానంలోని లోపాలను సవరించి మాతృభాషలో బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులు రద్దు చేసి పాఠశాలల విలీన ప్రక్రియ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సుబ్బయ్య, సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, చెన్నకేశవులు, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రశేఖర్

# మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఆటో నగర్‌లో మౌలిక వసతుల లేమితో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సదుపాయాలు కల్పించాలని ఎస్‌డిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ కార్యవర్గ సభ్యులు అతవుల్లాఖాన్ మాట్లాడుతూ ఆటో నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తదితర సమస్యలు అధికమయ్యాయని అన్నారు. నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఆటో నగర్ పరిస్థితి ఏ మాత్రం మారలేదని అన్నారు. మురుగునీరు, దోమల బెడదతో కార్మికుల ఆరోగ్యం ప్రమాదంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మగ్బుల్ హుస్సేన్, సుల్తాన్, కరీముల్లా, ఈశ్వర్ రెడ్డి, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.


సమస్యలపై మాట్లాడుతున్న ఎస్‌డిపిఐ నాయకులు

# ఆటోమెటిక్ వాతావరణ కేంద్రాలతో నిరంతర డేటా

◆ జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఖచ్చితమైన, రియల్‌టైమ్ వాతావరణ పర్యవేక్షణ కోసం ఆటోమెటిక్ వాతావరణ కేంద్రాలు (ఎడబ్ల్యూఎస్) నిరంతర డేటాను అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి తెలిపారు. మంగళవారం మండలంలోని నన్నూరు గ్రామంలోని ఏపి ట్రాన్స్‌కో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ వాతావరణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఆర్టీజిఎస్‌కు అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా వర్షపాతం, నేలలో తేమ శాతం, వాతావరణ పీడనం, గాలి వేగం, ఉష్ణోగ్రత వంటి వివరాలు ఆటోమేటిక్‌గా ఆన్‌లైనలో నమోదు అవుతాయన్నారు. తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి, అలాగే వ్యవసాయ ప్రణాళికలు రూపొందించడానికి ఈ వాతావరణ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ తెలిపారు. కేంద్రానికి సంబంధించిన యంత్రాల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ భారతి, డివైఎస్ఓ భాస్కర్, రామాంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్ సతీష్, విఎస్ఏ సరళ కుమారి, విఆర్ఓ మోహన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వాతావరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

# ప్రజాస్వామ్యాన్ని భయంతో నొక్కిపెట్టే ప్రయత్నం

**- వైసీపీ నేతల ఇళ్లపై పెట్రోల్ బాంబులతో దాడులు దారుణం**
**- కూటమి ప్రభుత్వంపై లీగల్ సెల్ మండిపాటు**


మాట్లాడుతున్న లీగల్ సెల్ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లో వైసీపీ నేతల ఇళ్లపై జరిగిన పెట్రోల్ బాంబు దాడులను తీవ్రంగా ఖండిస్తున్న ట్లు వైసీపీ లీగల్ సెల్ నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో గూండాలకు అడ్డుకట్ట లేకుండా పోయిందని లీగల్ సెల్ స్టేట్ జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అధికార ప్రతినిధి తిమ్మా రెడ్డిలు అన్నారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై కర్రలు, రాడ్లు, పెట్రోల్ బాంబులతో దాడులు చేయడం అమానుషమని ఖండించారు. రాజకీయ విబేధాల పేరుతో మహిళలపై భౌతిక దాడులకు పాల్పడటం నాగరిక సమాజానికి అవమానమని అన్నారు. వ్యాఖ్యలు నచ్చకపోతే న్యాయస్థానం ఆశ్రయించాలని అలాకాకుండా గూండాలను రెచ్చగొట్టి దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతుందని అన్నారు. ఇలాంటి దాడులు కొనసాగితే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ఉద్యమానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, వివేకానంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకునేందుకే అలజడులు

**- శాంతి భద్రతలకు విఘాతం, పెట్టుబడులు దూరం చేసే కుట్ర**
**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర**


నంద్యాల నాగేంద్ర

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులను అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే వైకాపా ప్రణాళికాబద్ధంగా అలజడులు సృష్టిస్తూ అశాంతి వాతావరణం కల్పిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర ఆరోపించారు. ముందస్తు వ్యూహం ప్రకారం అంబటి రాంబాబు చేత చంద్రబాబు నాయుడుపై, జోగి రమేష్ చేత నారా లోకేష్‌పై అసభ్యకర వ్యాఖ్యలు చేయించి టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టారని అన్నారు. టీ డీపీ శ్రేణుల నిరసనలోకి వైకాపా అరాచక శక్తులను చొప్పించి దాడులకు పాల్పడేలా చేశారని విమర్శించారు. ఇలాంటి కుట్రల పట్ల టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి సంయమనం పాటించాలని అన్నారు. తప్పు చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. వైకాపా పాలనలో ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి రాయలసీమను ప్రాజెక్టులకు దూరం చేశారని అన్నారు. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.2000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. అయితే 2014-19 మధ్య టీడీపీ పాలనలో చంద్రబాబు నాయుడు రూ.12,00,11 కోట్లు ఖర్చు చేయగా తరువాత కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే రూ.8 వేల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేసిందని తెలిపారు. వాస్తవాలను ప్రజలు గ్రహించి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న వైకాపాను రాజకీయంగా దూరం పెట్టాలని పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక నష్టంపై అసెంబ్లీలో ప్రస్తావించండి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలుగుతున్న ఆర్థిక నష్టం గురించి అసెంబ్లీలో ప్రస్తావించాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి అబ్దుల్‌లతీఫ్ యుటిఎఫ్ నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే కోట్లకు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి అబ్దుల్‌లతీఫ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జరుగుతున్న ఆర్థికనష్టంపై ఫిబ్రవరి 11వ తేది నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి, సమస్య పరిష్కరించాలని కోరారు. పిఆర్‌సి కమిటి తక్షణమే నియమించాలని, ఆలోపు 29శాతం ఐఆర్ ప్రకటించాలని, మెమో 57 ప్రకారం 2004కి ముందు నియమితులైన ఉద్యోగులందరికీ పాతపెన్షన్ అమలు చేయాలన్నారు. మెడికల్ బిల్లులో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టాలని ఎమ్మెల్యే కోట్లకు విన్నవించగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు మాణిక్యంశెట్టి, రామమూర్తి, ప్యాపిలి మండల సహాధ్యక్షులు రహీం, జిల్లా కౌన్సిలర్ అమీర్, వెంకటరమణలు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

◆ డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రైతుల అభ్యున్నతి కొరకు, వారి సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతూ రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం రైతుల గుండెల్లో నిలిచిపోయిందని డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ప్యాపిలి బ్రాంచ్‌లో ప్యాపిలి ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతుల అభివృద్ధి కొరకు రూ.52లక్షల లోన్ చెక్కులను డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మేనేజర్ శరణ్య, సిఇఓ ప్రతాప్‌రెడ్డి, టిడిపి నాయకులు తొప్పెల శ్రీనివాసులు, గొల్ల రామ్మోహన్‌యాదవ్, రాంపురం నాగేశ్వరరావు, కోదండరామయ్యయాదవ్, వార్డు మెంబర్ వెంకటేష్, పోతుదొడ్డి పుల్లారెడ్డి, బోయవాండ్లపల్లె కంబగిరి తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను అందిస్తున్న డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, టిడిపి నాయకులు, అధికారులు

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న నిర్వహించబోయే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయానలి ఏఐటియుసి పిలుపునిచ్చింది. ఈ మేరకు నంద్యాలలోని సిపిఐ కార్యాలయంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, జిల్లా సమితి సభ్యులు మురళీధర్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భూమన శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. గవర్నమెంట్ ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. లేబర్ కోడ్‌ల అమలుతో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని అందుకే అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మౌళిక వసతుల ఏర్పాట్లపై నిర్లక్ష్యం వద్దు



పెట్రోల్ బంక్ యాజమాన్యానికి ఆదేశాలిస్తున్న ఎస్సై నాగార్జున

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని పెట్రోల్ బంకల నిర్వహకులు వాహనదారులకు మౌళిక వసతుల ఏర్పాట్లపై ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని ప్యాపిలి ఎస్సై నాగార్జున్న ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున మంగళవారం మండల పరిధిలోని పెట్రోల్ బంక్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున పెట్రోల్ బంకుల నిర్వహకులతో మాట్లాడుతూ పెట్రోల్ బంకులలో మౌళిక వసతులు ఏర్పాట్ల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సరైనదికాదన్నారు. అలాగే మంచినీటి, ఉచితగాలి, టాయిలెట్స్, ఫైర్‌సేఫ్టీ, స్టాక్ ధర పట్టిక, సిసి కెమెరాలు వంటి సౌకర్యాలు లేకపోవడాన్ని గుర్తించారు. నిబంధనలకు విరుద్దంగా అమ్మకాలు జరగకూడదని, తప్పనిసరిగా నియమాలు పాటించాలని యాజమాన్యానికి హెచ్చరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ అభివృద్ధికి కృషి చేయండి



కాటసాని రామిరెడ్డిని సన్మానిస్తున్న మధుబాబు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** వైసీపీ ఎంతో నమ్మకంతో రాష్ట్ర స్థాయి పదవులు కట్టబెట్టిందని, పదవులు పొందిన వారు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. వైసీపీ రాష్ట్ర ఎస్సీ విభాగంలో కార్యదర్శిగా ఎన్నికైన దండు మధుబాబు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో వైసీపీ రాష్ట్ర స్థాయి ఎస్సీ విభాగంలో ఎన్నికకు కాటసాని రామిరెడ్డి చొరవ చూపించారని మధుబాబు అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్తకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఎస్సీల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కాటసాని రామిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బివి నాగార్జున్ రెడ్డి, చిక్కేపల్లె ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని



ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెలుగుదేశం నాయకులు, అధికారులు

**కోసిగి మేజర్ న్యూస్:** ఈనెల 7వతేదీన జరుగబోయే శ్రీరేణుక యల్లమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేయాలని మంత్రాలయం సొసైటీ ఛైర్మెన్ రాఘవేంద్రరెడ్డి అధికారులుకు సూచించారు. మంగళవారం కోసిగి పంచాయితీ కార్యాల యంలో అన్నిశాఖ అధికారులతో సర్పంచ్ అయ్యమ్మ అధ్యక్షతన సమీక్షా సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు జాతరపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్, త్రాగునీరు, వైద్యసౌకర్యాలు, భద్రత, రహదారులు వంటి సమస్యలపై చర్చించడం జరిగింది. భక్తులకు తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపాట్టాలని సూచిచండం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రామిరెడ్డి, వక్రాణి వెంకటేశులు, నర్సరెడ్డి, హొళగుంద కోసిగయ్య, నాడిగేని అయ్యన్న, తోవి రామకృష్ణ, జ్ఞానేష్, తహశీల్దార్ వేణుగోపాల్, విద్యుత్‌శాఖ ఏఈ, యస్ఐ రమేష్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి రంగస్వామి, రాజేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి

- శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి
- నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



పార్కింగ్ ప్రదేశాలను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా శ్రీశైలం నందు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. అనంతరం శ్రీశైలం నందు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా తీసుకునే చర్యలలో భాగంగా శ్రీశైలం నందు గల పార్కింగ్ ప్రదేశాలైన రింగ్ రోడ్డు వద్ద గల పార్కింగ్ ప్రదేశాలను, ఆర్టీసీ బస్టాండ్, సాక్షి గణపతి,హాటకేశ్వరం,సున్నిపెంట గ్రామం, లింగాలగట్టు మొదలగు ప్రదేశాలలో స్వయంగా పర్యటించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లింగాల గట్టు స్నానఘాట్ లను కూడా పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. శ్రీశైలం విచ్చేయు భక్తులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం లేకుండా పార్కింగ్ చేసుకోవాలని,రోడ్డుకు ఇరువైపులా ఎట్టి పరిస్థితుల్లో పార్కింగ్ చేయరాదని విజ్ఞప్తి చేశారు.

# వైన్‌షాప్‌లో దొంగతనం

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్‌:** కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలోని పి.ఆర్ వైన్ షాపులో దొంగతనం జరిగింది. వెనుక భాగంలో వైన్‌షాప్ రేకు తొలగించి రూ. 1,30,000 నగదు, రూ. 40వేల విలువ చేసే మద్యపానం బాటిళ్లను దొంగతనం చేశారు. వైన్‌సాప్ క్యాషియర్ పుట్టబాల మద్దిలేటి మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొలిమిగుండ్ల ఎస్.ఐ తెలిపారు.

# విద్యార్థులకు క్విజ్ పోటీలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి నిర్మూలన కోసం చేస్తున్న ప్రయత్నం విద్యార్థులకు అవగాహన కోసం క్విజ్ పోటీలు నిర్వహించారు. మంగళవారం తిమ్మపురంలో కస్తూరిబా పాఠశాల, ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఎంపిహెచ్ ఉశేన్‌రెడ్డి, పిహెచ్‌ఎన్ అమీనాబీ, ఎంఎల్‌హెచ్‌పి మల్లేశ్వరి , సిందురా, హసీనా, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగించాలని గ్రామాలలో చైతన్య పరచాలని వారు అన్నారు.

# యువశక్తి సంస్కరణల బడ్జెట్



సమావేశంలో మాట్లాడుతున్న సందు వెంకటరమణ

**డోన్, మేజర్‌న్యూస్‌:** కేంద్రం ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ దేశంలోని యువశక్తి సంస్కరణ బడ్జెట్ అని బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కార్యాలయంలో కేంద్ర బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సందు వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మాలసీతారామన్ ప్రవేశపెట్టి 2026 కేంద్ర బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం, సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే విజన్‌తో ముందుకు నడుస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్దపీట వేసిందని, రాజధానికి రూ.1128కోట్లు, వరుసగా 9వసారి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెడుతూ కొత్త రికార్డు సృష్టించారన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యం వైపు ప్రయాణిస్తున్న భారత్ ప్రయాణానికి ఇది బలమైన పునాదన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామాలను బలోపేతం చేయడం ఈ బడ్జెట్ ముఖ్య ఉద్దేశ్య మన్నారు. ఈ సమావేశంలో బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్, మండల అధ్యక్షులు బొంకూరి రవికుమార్, ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, జిల్లా ఐటి కన్వీనర్ అరబోలు వీరేష్, యువ మోర్చా నాయకులు భాస్కర్, విజయ్‌లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**



మహిళా రైతుకు నూతన పాసుపుస్తకాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, అధికారులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుందని, రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొని రైతు సంక్షేమంపై కూటి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులకు వివరించారు. అనంతరం ఏర్పాటు రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణికీ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో జగన్ ఫోటోతో ముద్రించబడిన పాత పాసు పుస్తకాల్లో అనేక సాంకేతిక లోపాలు ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటన్నింటినీ సరిదిద్దుతూ ప్రస్తుతం పూర్తిగా పారదర్శకమైన విధానంలో నూతన పాసుపుస్తకాలను రైతులకు అందించేందుకు రూపొందించామన్నారు. ఈ నూతన పట్టాదారు పాసుపుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్‌కోడ్ మాత్రమే ముద్రించి రైతులకు సంపూర్ణ నమ్మకాన్ని కల్పించామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వర రావుయాదవ్, ఆర్‌డిఓ నరసింహులు, తహశిల్దార్ భారతి, మండల కన్వీనర్ మెట్టుపల్లి సుదర్శన్, టిడిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాజా నారాయణమూర్తి, పెద్దపూదిళ్ళ ప్రసాద్‌రెడ్డి, గొల్ల రామ్మోహన్‌యాదవ్, గుడిపాడు వెంకటరెడ్డి, ఏనుగుమర్రి మోపూరి రామకృష్ణ, పోతుదొడ్డి పుల్లారెడ్డి, బావిపల్లి సతీష్, మోపూరి రాంభూపాల్, ఎస్‌కె.వలి, వార్డు మెంబర్ వెంకటేష్‌ప, వెంగళాంపల్లి మాజీ సర్పంచ్ జయశీలమ్మ, శంకర్, కోదండరామయ్యయాదవ్, రాంబాబు, వెంకటప్ప, వెంకటేష్, రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతనిధులు, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి చివరిలోగా
# ఉపాధి పనులు ముగించాలి

- సిమెంట్ రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి
- గ్రామీణ ఉపాధి హామీ డైరెక్టర్ షణ్ముఖ కుమార్

నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో : జిల్లాలో ఫిబ్రవరి చివరిలోగా ఉపాధి హామీ పనులను పూర్తి చేయాలని గ్రామీణ ఉపాధి హామీ డైరెక్టర్ షణ్ముఖ కుమార్ ఆదేశించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నంద్యాల పట్టణంలోని ప్రమదనంది దేవస్థానం కళ్యాణ మండపంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ఎంపీడీవో, ఎపిఓ, ఇసి ఎపిడి మరియు పంచాయతీ రాజ్ డిఇ, ఎఇలతో ఉపాధి హామీ పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. షణ్ముఖకుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న క్యాటిల్ షెడ్, క్యాటిల్ ట్రో పనులను వేగవంతం చేయాలన్నారు. మార్చి తర్వాత ఉపాధి హామీ పథకం విబిజి రాంజీగా మార్పు చెందుతుందన్నారు. ఆలోగా పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆయన ప్రథమనంది దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లా పిడి సూర్యనారాయణ, ఎపిడి సాంబ శివరావుతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థానం ఛైర్మెన్ చీకటి వెంకటచలం బాబు, ఈవో చంద్రుడులు అధికారులను సన్మానించారు. వేదపండితులు ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామ పిడి పిఆర్ ఎస్‌ఇ, పిఆర్‌ఇఇ, డిఇఇ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షణ్ముఖ కుమార్

### అయ్యప్ప స్వామి దేవాలయంలో
# శివస్వాములు ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నగరంలోని కొత్త అయ్యప్ప స్వామి దేవాలయం కైలాసగిరిలో మంగళవారం శివస్వాములు శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్వాములు స్వామివారికి అభిషేకం, మహామంగళారతి, పల్లకి సేవ ఊరేగింపు తదితర పూజలు చేశారు. మద్యాహ్నం, రాత్రి శివస్వాములకు శిక్ష ఏర్పాటు చేశారు. ఈ పూజల్లో శివస్వాములు నాగరాజు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా ఉన్న మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నోడల్ అధికారులు, రెవెన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పన్ను ఎగవేతను అరికట్టి ఆదాయ వనరులను బలోపేతం చేయడమే లక్ష్యంగా బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్నప్పటికీ నిర్ధిష్ట గడువులోగా బకాయిలు చెల్లించని పక్షంలో కుళాయి కనెక్షన్లు నిలిపివేయడం వంటి చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్నులు సమయానికి చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, స్వచ్ఛంధంగా బకాయిలు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈ గిరిరాజ్, డిఈఈలు పవన్, క్రిష్ణలత, నరేష్, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



కలెక్టర్, ఎస్పీకి పుష్కర ఘాట్ల వద్ద ఏర్పాట్లను వివరిస్తున్న అధికారులు

**శ్రీశైలం, మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యాం దిగువన్న గల లో లెవెల్,హై లెవెల్ పుష్కర ఘాట్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి,ఎస్పీ సునీల్ షోరాణ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల వద్ద ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను ఎత్తివేసి శుభ్రంగా ఉంచాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక మత్స్యకారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలలో ఏఎస్పి యుగంధర్ బాబు,డి.ఎస్.పి రామాంజీ నాయక్,శ్రీశైల దేవస్థానం ఛైర్మన్ రమేశ్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు, ఆర్డీవో నాగజ్యోతి,తహశీల్దార్ శ్రీనివాసులు, సీఐలు జీవన్ గంగనాథ్ బాబు,సుబ్బారావు తదితరులున్నారు.

# ప్రముఖ షోరూమ్స్‌లో చోరీకి యత్నం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల శివారులోని ప్రముఖ కార్ల షోరూమ్స్‌లో చోరీకి విఫలయత్నం జరిగింది. నంద్యాల నుంచి ఆళ్లగడ్డకు, మరియు ఆళ్లగడ్డ నుంచి నంద్యాల వైపుగా కర్నూలుకు వెళ్ళె రహదారిలో ప్రముఖ కార్ల షోరూమ్‌లోకి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గత రాత్రి ప్రవేశించి చోరీకి ప్రయత్నించారు. ముఖాలు కనిపించకుండా గుడ్డలను అడ్డం పెట్టుకొని కార్ల షోరూమ్‌లో అక్రమ ప్రవేశానికి ప్రయత్నించారు. సెక్యూరిటి గార్డుపై దాడి చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. షోరూమ్‌ల ప్రతినిధులు ఇంత వరకు రాత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేయనట్లు తెలుస్తోంది. అక్రమ ప్రవేశ సమాచారాన్ని పోలీసులకు తెలిపినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.




షోరూమ్‌లోకి ప్రవేశిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి

### రాయలసీమ సస్యశ్యామలం...
# కూటమితోనే సాధ్యం

- సీమ ప్రాజెక్టులను వైసిపి గాలికొదిలేసింది
- రైతులపై కపట ప్రేమ చూపి మోసం చేసిన ఘనత వైసిపిదే
- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



ఎత్తిపోతల పథకం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండి రైతులు సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలంటే అదే కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి ఆత్మకూరు మండలంలోని బుడ్డా వెంగళరెడ్డి(సిద్దాపురం) ఎత్తిపోతల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఎత్తిపోతల పథకం అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యేకు జరుగుతున్న అభివృద్ధి పనుపై, ఎత్తిపోతల పథకం నిర్వహణపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎత్తిపోతల పథకాల పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం మట్టిపనులు చేసి రూ. 900 కోట్లు వైసిపి ప్రభుత్వం కొల్లగొట్టిందని విమర్శించారు. ఐదేళ్ళ పాలనలో వైసిపి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు 2వేల కోట్లు ఖర్చుపెట్టినా ఏ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అంకితం చేసిన దాఖలాలు లేవని, ఐదేళ్ళలో దోచుకోవడం, దాచుకోవడమే చేశారని మండిపడ్డారు. 2014-19 వరకు సీమ ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు రూ. 12,011 ఖర్చు చేసి, అధికారంలోకి వచ్చిన ఎన్టీయే ప్రభుత్వం 19 నెలల పాలన లో 8వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. రాయలసీమలోని ప్రతి ప్రాజెక్టు నుంచి ఖరీఫ్‌లో సాగునీరందించినా, రబికి అందించేందుకు 80శాతం పూర్తి నిల్వలతో ఉన్నాయని అన్నారు. సీమలో జగన్ కార్యకర్తలతో సహా ప్రతి రైతు ఆనందంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబు జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు సాగునీరం దించారని అన్నారు. వైసిపి ఐదేళ్ళ పాలనలో సిద్దాపురం ప్రాజెక్టును అడవిని తలపించేలా చేసిందని, నేడు రూ. 10 కోట్ల నిధులతో బుడ్డా వెంగళ రెడ్డి(సిద్దాపురం) ఎత్తిపోతలకు పూర్వవైభవం తెచ్చామన్నారు. పంట కాల్వలు మరో ఐదు గ్రామాలకు సాగునీరు అందించేం దుకు రూ. 85 కోట్లు నిధులు మంజూరయ్యాయని అన్నారు. రాబోయే రెండేళ్ళలో పనులను పూర్తి చేసి సిద్దాపురం ప్రాజెక్టుతో ఆత్మకూరు మండలంలోని 28వేల ఎకరాలకు సాగు నీరందిస్తామన్నారు. కెసి కెనాల్, తెలుగు గంగ, మల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, భానకచెర్ల, గాలేరునగరి, హంద్రినివా వంటి అనేక సీమ ప్రాజెక్టులకు వందల కోట్లు ఖర్చు చేసి సాగునీరు అందిస్తు ఎన్టీయే కూటమి రైతులకు అండగా నిలిచిందన్నారు. అనంతరం సిద్దాపురం ఎత్తిపోతల పథకం గురించి అధికారులను కలెక్టర్ రాజకుమారి గణియా అడిగి తెలుసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే సహకారంతో ఎత్తిపోతల పథకం నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కారణంగా సచివాలయ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. డోన్ మున్సిపాలిటీలో ప్రభుత్వం చేపట్టిన అక్షర ఆంధ్ర సర్వేను ఉన్నతాధికారులు నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయడంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్ కఠినచర్యలకు పూనుకున్నారు. 8 సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 11మంది మహిళా పోలీసులు, వెల్ఫేర్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులను సమాచార నిమిత్తం ఉన్నతాధికారులకు కూడా పంపారు.

# 5న ఛలో పోతిరెడ్డిపాడు




పోస్టర్‌లను విడుదల చేస్తున్న వైయస్ఆర్‌సిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** సీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా జలాల వాటాకు ఇన్సూరెన్స్ లాంటి రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని ఫిబ్రవరి 5వ తేది చేపట్టబోతున్న ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి సంబందించిన పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల వైకాపా అధ్యక్షుడు సోమేష్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్‌హుస్సేన్, పార్టీ వ్యవసాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి మెట్టు వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌ఈ.రాజవర్ధన్, కౌన్సిలర్ ఆర్ట్ రమణ, మండల యూత్ అధ్యక్షుడు దొరపల్లె చిరంజీవి, మల్యాల శ్రీనివాస్‌రెడ్డి, క్వాలిటీ అబ్దుల్లా, రమేష్‌రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దందాపై ప్రశ్నిస్తే కిడ్నాప్‌లు చేయడం దారుణం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో మోహన్‌బాబు అక్రమ దందాపై ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేయడం హేయమైన చర్య అని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. మంగళవారం ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, వినోద్ అక్రమ కిడ్నాప్‌కు నిరసనగా కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు ధర్నా నిర్వహించి మోహన్‌బాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అంజి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాయి ఉదయ్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిజి రామకృష్ణ,



మోహన్‌బాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె అరుణ, ఆర్‌విఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణలు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో తిరుపతి జిల్లాలోని మోహన్‌బాబు యూనివర్సిటీలో ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ విద్యార్థి సంఘాలు పదే పదే ఆందోళనలు చేస్తున్నాయన్నారు. అయితే మోహన్‌బాబు యూనివర్సిటీకి చెందిన బౌన్సర్లు, గూండాలు దాదాపు 40మంది కార్లలో వచ్చి అక్బర్, వినోద్‌లను నిర్బంధించి కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకుని కిడ్నాప్ చేశారన్నారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులకు ఏమాత్రం ప్రాణ హాని జరిగినా అందుకు మోహన్‌బాబే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆర్య, పృద్వి, అఖిల్, రమేష్, రాఘువేంద్ర, హుస్సేన్ బాష, నగేష్, విజయ రామాంజనేయులు, కుమారి తదితరులు పాల్గొన్నారు.